# దాంపత్యదీపం

## ప్రషాఠిర్క

డాక్టర్ నాయన హాస్పటల్ నుంచి ఇంటికి వచ్చాడు. గబగబా ఇంట్లోకి నడిచాడు కారు బయట వదలి. డ్రస్ మార్చేసి, టర్కీ టవల్ చుట్టుకొని బాత్‌రూం కేసి నడిచాడు. లోపలకు వెళ్ళి బోల్టువేసి — టవల్ విప్పేసి — నగ్నంగా స్నానం చేయసాగాడు. అతని ఆలోచనలన్నీ ఈరోజు చేసివచ్చిన ఆపరేషన్ గురించి ఆలోచించటం కాదు. ఆ పేషెంట్ క్రిటికల్ పొజిషన్ గురించి ఆలోచించడంకాదు. అవన్నీ అతని అసిస్టెంట్స్ చూచుకొంటారు. అతని ఆలోచనలన్నీ రేపు పోటీకి పంపే 'కథ' గురించే. స్నానం చేస్తూనే ఆలోచిస్తున్నాడు. సడన్‌గా... అతని ఆలోచనలకు కేంద్ర బిందువు దొరికింది. అదే అతని కథకు ప్లాటుగా నిర్ణయం దొరికినట్టు ఫీలయినాడు.

కేంద్ర బిందువు మరేం కాదు — 'నపుంసకత్వం' — దానిమీదే కథ రాయాలనుకొన్నాడు. హాయిగా ఊపిరి పీల్చుకున్నాడు. స్నానం అంతా కానిచ్చాడు. బయటకు వచ్చాడు టవల్ చుట్టుకొని. అతని భార్య ఇంకా రాలేదు. ఆవిడ గొప్ప సంఘ సంస్కర్త. ఆ పనిమీద బయటకు వెళ్ళింది. ఎప్పుడు వస్తుందో తెలియదు. ఆమెను గురించి ఆలోచించటం మానిన తర్వాత డాక్టర్ నాయన కథలు రాయడం మొదలు పెట్టాడు. అప్పటి నుంచే అతనికి నిజమైన మనశ్శాంతి దొరికినట్టు ఫీలయినాడు కూడా.

తన రూంలోకి వచ్చి టవల్ విప్పేసి లుంగీ కట్టుకొని 'కథ'ను గురించి ప్లాట్ సిద్ధం చేయసాగాడు. వరుసగా కథలోని విషయాలన్నీ తయారవుతున్నాయి. మధ్యమధ్యలో తన 'సంసారగొడవలు' గుర్తుకు వచ్చినా — వాటిని పక్కకు నెట్టేసి — 'పోటీ కథ'కై కాగితం, కలం తీసుకొన్నాడు.

ఇంతలో పనమ్మాయి కాఫీ తెచ్చి ఇచ్చింది. కాఫీ అందుకొంటూ ఆ అమ్మాయికేసి చూశాడు. 'మంచి వంపులు' వున్నాయనుకొన్నాడు. తనకు దొరకని వంపులు ఆమెకు వుండడం — అవి ఎవరో వెధవ అనుభవించడం కొంత అన్‌హేపీగా వున్నా, నిట్టూర్పు తప్ప ఇంకేం చేయలేకపోయాడు. కాఫీ తాగి కప్పు పనమ్మాయికి ఇచ్చాడు. అంతవరకూ అక్కడే వుండి నగ్న ఆడబొమ్మను అసహ్యంగా చూస్తున్న ఆ అమ్మాయి ఆ కప్పు తీసుకొని — వింత ఆలోచనతో బయటకు నడిచింది.

డాక్టర్ నాయన కథ మొదలుపెట్టాడు.

* * * *

రాజు, హేమ చక్కటి జంట అని వారి పెళ్ళిలో అందరూ అనుకొన్నారు. అనుకోవటమే కాదు. నిజమంతే కూడా! రాజు ఆరు అడుగుల ఎత్తే కాకుండా దానికి తగ్గ అన్ని హంగులు కలవాడు. అంటే అందం, చందం, డబ్బు, అధికారం, కారూ గీరూ... అన్నమాట. హేమ కూడా పెద్దింటి పిల్లే. ఆ అమ్మాయికీ అందం, సినీ తారకుగల గ్లామరు — వాళ్ళ నాన్నకుగల ఆస్తిలో సగం వాటా ఈ పిల్లకూ వచ్చాయి. ఇంకేం — ఆ పెళ్ళి ఎంత పెద్ద ఎత్తున జరగాలో అంత ఎత్తున జరిగింది. దానికి సామాన్యుడి నుండి ఢిల్లీ సింహాసనం నుంచి మనుష్యులు వచ్చి ఆశీర్వదించారు. పొగిడారు. బహుమతులు అందజేశారు.

రాజు హేమను చూశాడు. పెళ్ళి చూపులలోనే కాదు. తర్వాత పెండ్లికి ముందూ ఆమెను చాలా సార్లు చూశాడు. మాట్లాడాడు. హేమ తనకు తగిన పిల్ల అని అతను పూర్తిగా నమ్మాడు.

హేమ రాజును చూసింది. హేండ్సమ్ అనుకొంది. ఆమెకు వరుసగా తన క్లాస్‌మేట్స్ తన్నారాధించినవారు, తను తిరస్కరించినవారూ, హీరోలు చిరంజీవి, అమితాబ్, సిల్వర్‌స్టాలన్ మొదలగువారంతా గుర్తుకువచ్చారు. మనస్సంతా అయోమయం అయింది. అయినా రాజును చూసి తృప్తిగా ఫీలయ్యింది.

ఇద్దరూ ఒకరి నొకరు చూసుకొన్నారు.

హాయిగా నవ్వుకొన్నారు.

ఆకాశం నిర్మలంగా వున్నది. నక్షత్రాలు మినుకు మంటున్నాయి. చంద్రుడు అందంగా చల్లగా వున్నాడు. ఆ యాభై లక్షల భవనంలో మూడో అంతస్తులో — ఒక రూం దేదీప్యమానంగా పూల తోటీ, లైట్లతోటీ చాలా కాస్ట్లీగా అలంకరించబడి వున్నది. బంధువులంతా క్రింద ఎవరి హడావుడిలో వారున్నారు, ఒక 'సృష్టికార్యం'కు నాంది పలక టానికై.

రాజు తన స్నేహితులతో ఒక ఎ.సి.రూంలో ఎడల్టు జోక్‌లతో పగలబడి నవ్వుతున్నాడు. స్నేహితు లందరూ తమకు నచ్చిన, తాము గెలిచిన 'ఎడ్వం చర్స్' చెప్తున్నారు. రాజు వింటున్నాడు. నవ్వు కున్నాడు హాయిగా — గర్వంగా.

హేమ గదిలోనూ ఇదే తంతు నడుస్తున్నది. అందమైన అమ్మాయిలు హేమ చెవులు రెంటినీ ఆక్రమించేశారు. ఆ చెవుల్లో ఏం గుసగుసలు చెప్తున్నారో కానీ హేమ ఒళ్ళంతా సిగ్గులతో దేవేంద్రుని ఒంటిలా అయ్యింది. ఏం చేయాలో తోచక ఉలిక్కి పడుతున్నది.

అంతలో ఒక పెద్దామె వచ్చి, "రావే కోడలా రా. అబ్బాయి పైన వున్నాడు... ..." అంటూ, "ఏమే పిల్లలూ దాన్ని దాని మొగుడు దగ్గరకు పోనియ్యరా ఏమిటి! పదండి - పదండి మీకూ వున్నాయిలే ఆ రోజులు ముందు..." అంది. అమ్మాయిలంతా బోలెడు సిగ్గు నటించారు. కొద్దిమంది ఆ ఎక్స్ పీరియన్స్ ఎప్పుడో అయ్యిందిలే అనుకున్నారు. చాలా కొద్దిమంది, ఎట్లా వుంటుందో అనుకొన్నారు.

హేమను గదిలోకి పంపారు.

రాజు అంతకుముందే గదిలో వున్నాడు — మూడు ఐదుల సిగెరెట్లు త్రాగుతూ.

హేమ పాలగ్లాసుతో రాలేదు. అంతకు ముందే ఆ గదిలో ఫ్లాస్కులో పాలు, రెండు ఖాళీ గ్లాసులు అక్కడుంచారు మిగతా తినుబండారాలతో.

* * * *

రాజు నవ్వి, "రా హేమా!" అన్నాడు.

హేమ రాజువంక చూసి నవ్వి అతని దగ్గరకు వచ్చి నిలబడింది. రాజు ఆమె చేతిని తీసుకొని ముద్దు పెట్టుకొన్నాడు — సిగరెట్టు యాష్ ట్రేలో పెట్టి.

తర్వాత అన్నాడు "ఇవ్వేళ నువ్వెంత ముద్దొస్తున్నావో తెలుసా! ఎంత అందంగా వున్నావో తెలుసా?" అన్నాడు.


హేమ ఉక్కిరిబిక్కిరి అయింది. ఆమె మనస్సంతా ఆనందంతో నాట్యంచేసింది. అతని నుండి మెల్లిగా కిందకి జారింది. అతన్ని ఆనుకొని అతని మొహం లోకి చూసింది.

రాజు ఆమె మొహంలోకి చూశాడు.

అలా రెండు నిమిషాలపాటు చూసుకొన్నారు. ఆ కనులు 'ఏం మాట్లాడుకొన్నాయో ఏమో' — ఒక్కసారిగా ఫక్కున నవ్వారు.

హేమను అలాగే బెడ్ దగ్గరకు తీసుకువెళ్ళాడు. పక్కన కూర్చోపెట్టుకొన్నాడు. ఆమె భుజాలపై చేతులు వేసి — ఆమె కళ్ళల్లోకి చూస్తూ, "హేమా! ఈ రాత్రి ఎంత అమృతం చూపిస్తావో?" అన్నాడు.

"మీరెంత అమృతం కురిపిస్తే నేనంత అమృతం



చూపిస్తాను" అంది.

"అమ్మదొంగా!" అంటూ మరో మారు కౌగలించుకొన్నాడు. పెదవులు కలిపాడు. లిప్‌స్టిక్ వాసన తప్ప పెద్ద మాధుర్యం లేదనుకొన్నాడు. ఎందుకో ఆ పెదవులు 'అమృతం' పంచేవిగా లేవు. వేడిగా లేవు. చల్లగా వున్నాయి. లిప్‌స్టిక్‌తో కొద్దిగా డ్రై అయి వున్నాయి.

పెద్ద తృప్తి ఏం కలగలేదు.

హేమ కూడా అంతే ఫీలయ్యింది. సిగరెట్ వాసన అసహ్యంగా వున్నది. అతని పెదవులు చాలా మృదువుగా వున్నాయి. ఎందుకో వాటికి గట్టితనం లేదా అనుకొన్నది. అక్కడ జరిగిన లాలాజల మార్పిడి కూడా అసంతృప్తినే మిగిల్చింది.

అయినా రాజు పెద్దగా నిరుత్సాహపడలేదు. తృప్తిగా హేమను కౌగలించుకొని — "హేమా! ఈరోజు మన మొట్టమొదటి రోజు. నీకూ — నాకూ తెలుసు. ఈరోజు ఏం చేయాలో. కానీ... ముందుగా — నేను... నేను... నీకు మనస్ఫూర్తిగా నచ్చానా?" అని అడిగాడు.

హేమ నవ్వి... "లేకపోతే పెళ్ళెందుకు చేసుకొంటాను?" అంది. అంటూనే వున్న ఆమె మనస్సులోకి తన కోసం వేటాడిన పురుషులంతా లైన్లోకి వచ్చి నిలబడ్డారు— 'మమ్మలనందర్నీ వదిలేసి వీడిని చేసుకొన్నావ్ కదూ!' అంటూ. హేమ ఒక్కసారి తల విదిలించింది. వారంతా పారిపోయారు.

హేమ అడిగింది "నేను మీకు నచ్చానా?" అని.

రాజు నవ్వి, "నీ కోసం... నేను... నేను ఎంత కాలంనుంచి ఎదురుచూస్తున్నానో తెలుసా! మొట్ట మొదటిసారి మనం చిరంజీవి ఫంక్షన్‌లో కదూ కలుసుకొన్నది. అప్పుడే నీలాంటి భార్య కావాలనుకొన్నాను. నీవే దొరికావు" అన్నాడు.

హేమకు ఎందుకో సంతోషం వేసింది. తన మనస్సులోకి వచ్చినట్టుగా ఈయన మనస్సులోకి విజయశాంతి, సుమలత, శ్రీదేవి ఇంకా ఎక్స్, వై, జెడ్ రాలేదు కదా... అని. అయినా వస్తే తల విదిలించే వాడేగా... లేదా ఇంత సిన్సియర్‌గా మాట్లాడేవాడు కాదు అనుకొంది.

రాజు ముందుకి వంగి ఆమె బుగ్గమీద ముద్దు పెట్టుకొన్నాడు. హెవీగా మేకప్ చేసుకోవడంవలన ఆ తాలూకు రంగు అంతా అతని నోటికి అంటింది. చిరుచేదుగా తగిలింది.

•ఈ కవులు, ఈ రచయితలు, ఈ వెధవలు పెదవులు మధురంగానూ, బుగ్గలు బూరెల్లాగానూ వుంటాయంటారు. ఎంత తియ్యదనాన్నైనా జుర్రుకోవచ్చు అంటారు. మరి ఇక్కడ

# పిధ్వకం

"నాపేరు ఉష అండీ. నేను బి.ఏ. చదివాను. మీ బ్యాంక్ 'సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్'లో రుణాలిస్తున్న దని తెలిసి అప్లై చేయడానికొచ్చాను" అంది ఉష గబగబా.

ఆ సంబై ఏళ్ళ బ్రాంచి మేనేజరు ఆదరంగా ఉష వైపు చూసి కూర్చోమని చెప్పాడు. "మంచిదమ్మా! మీలాంటి వాళ్ళందరూ గవర్నమెంట్ ఉద్యోగాల కోసం చూడకుండా ఇలా ఏదయినా పెట్టుకుని మీ తిండికి మీరు సంపాదించుకొంటే, ఈ దేశం కచ్చితంగా బాగుపడుతుందమ్మాయ్!...... ఇంతకీ ఏం పెడదామనుకొంటున్నావు? పెట్టుబడి ఎంత? వర్కింగ్ కాపిటల్ ఎంత?" అంటూ చేతిలోని అప్లికేషన్ తీసుకొన్నాడు.

"ఇనీషియల్ కాపిటల్ పాతిక వేలండి. వర్కింగ్ కాపిటల్ సంవత్సరానికి రెండు వేలండి!"

"ఆహా! ఇంతకీ ఏం పెడదామనుకొంటున్నావు?"




"నేనేం పెట్టనండి. ఆ డబ్బు పెట్టి ఓ క్లార్కుని పెళ్ళి చేసుకుంటా."

"ఆ! అయ్యో! కట్నాలకి రుణాలివ్వదమ్మా ఈ బ్యాంక్. గవర్నమెంట్ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా నీ బతుకు నువ్వు బతకడానికి లోన్ ఇస్తుంది. అంతే!"

"అవునండి! నేవింక గవర్నమెంట్ ఉద్యోగం అడగనండి......"

"అంతే కాదమ్మా... నువ్వేదయినా దేశం కోసం ఉత్పత్తి చేయాలి. లేకపోతే లోన్ ఇవ్వకూడదు."

"దానికే వుందండి? ఇప్పుడు నలుగురయిదుగురు వర్ధంటున్నారు కానీ, ఆ మాత్రం దేశం కోసం పొడుర్ని ఉత్పత్తి చేయగలనండి... ఇది ప్రొడక్షన్ ఓరియంటెడ్ కదా? లోన్ ఇప్పించండి సార్!"

"అలా కుదరదమ్మా... అయినా ఈ వర్కింగ్ కాపిటల్ ఎందుకంట?"

"ఆ మాత్రం తెలీదండి? పండగలకీ, పబ్బాలకీ కానుకలూ గిటా ఇవ్వద్దా? అలా ఇస్తుంటేనే కదా నాలుగు కాలాం పాటూ తిండి దొరికేదక్కడ?... ఎలాగయినా రుణం ఇప్పించండి సార్!"

ఆ ఆడపిల్లల తండ్రికి ఎలా కాదనాలో తెలియక నోరు వెళ్లబెట్టుకొని కూర్చున్నాడు ఆ అప్లికేషన్ చేత్తో పట్టుకొని.

—సోమశేఖర్

అట్లాంటి దేం కలగ డంలేదే...' అనుకొని, ఇంకా ముందుకు కదిలాడు. మెల్లిగా పమిట జార్చాడు. హేమ చేతులు అడ్డం పెట్టుకొంది. కళ్ళతో లైటు చూపింది. కళ్ళతోనే 'కాస్సేపాగి' అంటూ ఆమె జాకెట్టు తీశాడు. బ్రా ఊడదీశాడు.

అంతే!

రాజు... మనస్సంతా ఒక్కసారిగా షాక్ తిన్నది. అతనికి ఆడవాళ్ళ అందంపై చాలా ప్రత్యేకమైన అభిప్రాయాలు అతని మనస్సు పొరల్లో వున్నాయి.

అటువంటిది –

పాపం!

హేమకు తగినంతగా ఆమె పర్సనాలిటీకి తగినంతగా ఆమె వక్షో సంపద లేదు — మిగిలిన సంపద వలే...

రాజు!

రాజు మొఖం చిన్నబోయింది. అయినా, హేమకు తెలియకుండా కవర్ చేశాడు. కానీ హేమ అతన్ని అప్పుడే అబ్జర్వ్ చేసేసింది. తనకు తెలుసు తన సంపద. దీన్ని గురించి ఆమె లోగడ ఆలోచించకపోలేదు. దీనికోసం ప్రత్యేకమైన వ్యాయామం, హార్మోన్లు వాడింది కూడా. కానీ అత్యధిక ఎదుగుబడి కాలేదు. డాక్టర్లు ఇంకా ఎక్కువ వాడరాదన్నారు. అయినా సుఖ సంసారానికీ, వక్షోజ సంపదకూ సంబంధం లేదని వక్కాణించారు. దాంతో హేమ సంతృప్తిపడింది.

కానీ, ఈ రోజు రాజు మొఖంలోని చిన్నబోయిన చీదిక ఆమె మనస్సును ఆందోళనకు గురిచేసింది.

ఇక రాజు... లైటు తీసేశాడు...

ఇద్దరూ ప్రక్కన చేరారు. ఇద్దరూ — నగ్నరూపం పొందారు. హోరాహోరీగా తెచ్చుకున్న ఉత్సాహంతో పోరాటం సరిపారు.

ఫలితం శూన్యం...

రాజు...

రాజు...

రాజు బాగాలేదు. ఎందుకో అతని మనస్సు ఉత్సాహం చూపడంలేదు. హేమ అద్భుతమైన పోరాటం చూపినా రాజులో... చెలితి చెలితి...

అతను...

ఫెయిలయ్యాడు. ఉద్రేకం లేదు. హేమను... హేమను... ఒంటరిదాన్ని చేసి... అవమానంతో పక్కకి తిర్గి పడుకున్నాడు.

హేమకు ఇదంతా అయోమయమయింది.

ఏం జరిగిందీ అర్థమయ్యేసరికి ఆరడుగుల రాజూ — ఆర్నెల్ల పాపాయిలా కన్పడ్డాడు.

ఇప్పుడేం చేయాలి?

తనేం చేయాలి?

తనవారికేం చెప్పాలి?

తన జీవిత మేమిటిప్పుడు?

చదువుకున్న అమ్మాయి కాబట్టే, ఏడుపు వచ్చినా దిగ మింగుకుని 'చూద్దాం — ఏమౌతుందో... అని అలాగే నిస్పృహతో అతని పక్కనే పడుకుంది అతని పైన చెయ్యి వేసి. ఆ చెయ్యి అతనికి పాములా వున్నది. అతను ఆమెకు చల్లగా, మంచుమనిషిలా వున్నాడు.

తెల్లారింది — బ్రతుకుకోసం.

మూడు రాత్రులు ఇంతే!

హేమ ఇక సహించలేకపోయింది.

"ఏమిటిదంతా! మొదటి రోజు తమాషా చేస్తున్నావనుకున్నాను. రెండవ రోజు పరీక్ష ఏమన్నానేమో అనుకున్నాను. కానీ... కానీ... మీరు... మీరు... నిజంగా... ఏమీ..."

రాజు మొఖం పాలిపోయింది. అలాగే చూస్తూ "సారీ హేమా! నాకింత వరకు ఏ అమ్మాయితో పరిచయం లేదు. ఇలాంటి పనీ లేదు. నేను మొగవాడినే... నాలో స్పందనలున్నాయి. కోరికలున్నాయి. ఆవేశముంది. మరి... మరి... ఎందుకు ఇలా ఫెయిల్ అవుతున్నానో తెలియడంలేదు. నిజం నన్ను నమ్ము హేమా! నీ జీవితం నాశనం చేయాలని నాకు లేదు. ఈ పరిస్థితి నాకే కొత్తగా వున్నది. నేనేం చేయాలో నాకే తోచడంలేదు. నేను మొఖాన్ని ఎలా ఎత్తుకుని తిరగాలో తెలియడం లేదు. నా స్నేహితులందరూ తమ తమ ప్రతాపాలు చూపిస్తుంటే — నేను ఇలా... ఇలా... చిపోవలసిందేనా? ఏమిటి... నా బ్రతుకు — నీ బ్రతుకూ ఏం కావలసి వున్నది?" అని అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు.

అతని ప్రతిమాట హేమ విన్నది. హేమకు గర్వం కలిగింది. 'అతను నిజంగా అమాయకుడు. ఇతన్ని... ఏదో... ఏదో... ఫీలవుతున్నాడు.

'ఎందుకో ప్రతిస్పందన లేక బాధపడుతున్నాడు అనుకుని జాగ్రత్తగా ప్రతి నిమిషమూ — ప్రతి సెకండూ పెళ్ళయిన నాటినుంచి అతను పక్క నున్న ప్రతి సన్నివేశమూ రికలక్టు చేసుకోసాగింది.

అంతే!

ఆమె మనస్సు ఒక్కచోట ఆగింది.

అంతే!

సొల్యూషన్ దొరికింది. గట్టిగా నవ్వి "రాజూ రేపు మనం డాక్టరు దగ్గరకు వెళ్తున్నాం. ఇది ఎవ్వరికీ చెప్ప నవసరం లేదు. మన ఇద్దరిలోనే వుంటుంది. మన జీవితాలు మనమే బాగుచేసుకుందాం!" అంది.

రాజు అయోమయంగా చూశాడు హేమను.

మానసిక నిపుణులు డాక్టర్ ప్రసాద్ హేమను, రాజును ఆహ్వానించాడు. ఇద్దర్నీ పలకరించాడు. తిర్గి ఇద్దర్నీ విడివిడిగా పరీక్షించాడు, ప్రశ్నించాడు.

ఇద్దర్నీ కొన్ని పరీక్షలు చేయించాడు. దానికి కావలసిన రక్తమూ, వీర్యమూ తీసుకున్నాడు.

మూడు రోజుల తర్వాత రమ్మనమన్నాడు. ఈలోగా రాజు, హేమల పూర్తి మానసిక శారీరక విశ్లేషణ, వారి అలవాట్లు, వారి హావభావాలు, చివరికి హేమ చెప్పిన సంశయం — రాజు పూర్వపు సెక్సు ఆలోచనలూ అన్నీ... అన్నీ... స్టడీ చేశాడు.

చివరకు చిరునవ్వు నవ్వుకున్నాడు.

** ** **

మూడు రోజుల తర్వాత రాజు, హేమ వచ్చారు.

# వారసత్వం

నూనూగు మీసాల నూత్న యౌవనంలో నువ్వు విని నేర్చుకున్న
ఆదర్శాల మాటలు
లాంఛనప్రాయంగా నలుగురూ పాడే అందమైన పాటలు
నువ్వు నడుద్దామనుకున్న రోడ్డులో వుండే స్పీడు బ్రేకర్లు
మధ్య తరగతి ఆదర్శాల మోజులకు నిత్యం పడే బ్రేకులు
కాలం గడచిన కొద్దీ తెలుసుకుంటావు
నీ సుందర స్వప్నాల ఆదర్శాల పాటలు
నువ్వు మొయ్యలేని బరువైన మూటలు.

చెల్లాయి పెళ్ళికి కావలసిన డబ్బుతో ప్రారంభమయిన రాజీ
కూతురు పెళ్లయేసరికి సహజంగా సర్దుకుంటుంది!
అపుడపుడు హృదయం చేసే తిరుగుబాటు- ఆరిన అగ్నిశిఖ
నిరతాందోళిత హృదయంలో ఎప్పుడో మూల్గే అంతరాత్మ
పిరికితనంతో, జడత్వంతో, సర్దుబాట్లతో శాశ్వతంగా మూగవోతుంది.

రోజులకు, రాజీలకు, సర్దుబాట్లకు అంకితమయిన నువ్వు
కొడుకుల చదువులకు, ఉద్యోగాలకు,
కూతుళ్ల పెళ్లిళ్ల వెర్సస్ కొడుకుల పెళ్లిళ్ల,
స్వప్రయోజనాలకు, స్వతంత్ర ప్రమోషన్లకు
నలుగురు మెచ్చి ముద్ర వేసే సంఘపు స్థాయికి ఎదగడానికి
వేసుకున్న లాభ నష్టాల బేరీజుల బేలన్సుషీట్లలో



చిత్రం: [illegible]

తల మునకలయి చేస్తున్న జీవితపు ఫీట్లలో
నీ నెట్‌వర్తెంతో తేల్చుకోవడానికి పడే అవస్థ!

ఆరిపోయిన ఆదర్శాల దీపానికి చుట్టూ
దిట్టమైన గోరీ కట్టి, సమాధి చేసి
రక్తం ఉడుకు తగ్గినపుడు నేర్చుకున్న క్రొత్త పాఠాలను
తల నెరిసిన జీవితపు అనుభవాల ఓటమిని
భద్రంగా పదిలంగా మరొక్క తరానికి అందజేస్తావు.

- రమణమూర్తి

రాజును ముందు గదిలోకి పిలిచాడు.

అతనితో చెప్పాడు "పెళ్ళి కాకముందు మీరు విపరీతంగా కేబెరాలు చూసేవారని చెప్పారు కదా! అప్పుడు మీ మనస్సు ఒక రకమయిన తృప్తికి స్పందించేది. అది ఆడవారి స్తన సౌందర్యానికి. వాటి కదలికలు, వాటి వూపే... మీకు పూర్తి వాంఛను రేకెత్తించేది. కాని మీ మొదటి రాత్రి... మీ భార్య బ్రెస్ట్ సౌందర్యం మిమ్మల్ని మానసిక గ్లానిలోకి తోసేసింది. దాంతో మీరు స్పందించలేకపోయారు. ఇదే మీ ఫైల్యూర్‌కు కారణం. ఈ మందులు వాడుతూ నేను చెప్పినట్టు చెయ్యండి" అని అతనిని బయటకు పంపాడు.

హేమను లోనికి పిలిచాడు. "అన్ని టెస్టుల్లోనూ నీ భర్తకు పాజిటివ్ రిజల్ట్సు వచ్చాయి. హి ఈజ్ పర్‌ఫెక్ట్. కానీ చిన్న మానసిక వక్రం వలన... మొదటి రోజు తడబడ్డాడు" అని ఆమెకు అంతా చెప్పి ఆమె చేయవలసిన పని చెప్పాడు. హేమ సంతోషంతో డాక్టరుకు థాంక్స్ చెప్పి, బయటకు వచ్చింది.

రాజు, హేమ ఇంటికి వచ్చారు.

** ** **

సంవత్సరానికల్లా రాజు, హేమకు పండంటి బాబు పుట్టాడు. వాళ్ళ ఆనందానికి అడ్డు లేదు. హాయిగా పూర్తి సంపదతో వాళ్ళు ఆనందంగా వున్నారు.

డాక్టరు నాయన కథ రాసి — ఎందుకో అలసటగా



వెనక్కి వాలాడు. "ఈ కథ పాఠకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో... తనను సెక్సు కథల రచయిత అనుకోరు కదా! అయినా ఈ ప్రాబ్లెమ్ చాలా గొప్పది... దీనికి స్పందించని పాఠకులు వుండరేమో! అయినా... అలా కథ మధ్యలో ముగిస్తే రాజు — హేమలకు ఆ డాక్టరు చెప్పిన సొల్యూషన్ తెలియాలి కదా! అది తెలియకపోతే పిచ్చి సస్పెన్సులో ప్రేక్షకులు పిచ్చివారవుతారు. తన్నే పిచ్చి రచయితననికూడా అనుకోవచ్చు" అని భయపడి... మరల కథ చివర ఇలా చేర్చాడు.

** ** **

రాజు, హేమ ఆ రోజు రాత్రి తమ గదిలో యథేచ్ఛగా విడియోలో అద్భుత స్తన సంపద గల ప్రఖ్యాత కేబరేల కేబరే నృత్యం చూడసాగారు. రాజు రాజయ్యాడు. హేమ బంగారపు ముద్దయింది. ఆ ఇంట 'బాబు' వెలిశాడు. అంతకన్నా ఇంకేం కావాలి.

*[గంట టైమిచ్చి కథ రాయాలని గొడవ పెట్టి, కథ రాయించిన మిత్రుడు శ్రీ **P.S.N.** శాస్త్రిగారికి ప్రేమతో అంకితం...]*